



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 7 సెప్టెంబర్ 2025 - పేజీలు 8


# రైతులకు విరివిరిగా రుణాలు




- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని బ్యాంకర్లకు పిలుపు
- వ్యవసాయ ఆధారిత రంగాలకు చేయూతనివ్వండి
- ప్రతి రంగం స్వయం సమృద్ధి సాధించాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో కౌలు రైతులకు పంట రుణాలతో పాటు, పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరుకు బ్యాంకర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశమందిరంలో జరిగిన బ్యాంకర్ల జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశము (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశము (డీఎల్ఆర్సీ)లో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, తెనాలి శ్రావణ్ కుమార్ తో కలసి పాల్గొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి త్రైమాసికంకు సంబంధించి జిల్లా క్రెడిట్ యాక్షన్ ప్లాన్‌పై కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బ్యాంకర్లతో సమీక్షించారు.



ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయశాఖకు సంబంధించి స్వల్పకాలిక రుణాలు, కౌలు రైతులకు పంట రుణాలు, అనుబంధశాఖలకు సంబంధించి పశుపోషణకు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు, విద్యా, హౌసింగ్ రుణాలు, విశ్వకర్మ, పీఎం సూర్యఘర్ తదితర పథకాలకు నిర్దేశించిన లక్ష్యాలు, వాటిలో పూర్తి చేసినవి, లక్ష్యాలను పూర్తి చేయలేకపోవటానికి గల కారణాలు, వాటి పరిష్కార మార్గాలపై బ్యాంకుల వారీగా, పథకాలు వారీగా సమీక్షించి కేంద్ర మంత్రి సూచనలు అందించారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పబ్లిక్, ప్రైవేటు రంగం బ్యాంకులు సామాజిక భాధ్యతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన పథకాలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఖచ్చితంగా రుణాలు మంజూరు చేయాలన్నారు.


**మిగతా 3వ పేజీలో**


## పేదల వైద్యశాలల ఏర్పాటు

- అభివృద్ధికి రూ. 8.15 కోట్లు మంజూరు
- పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ వెల్లడి
- నియోజకవర్గంలో 13 కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు
- రూ.7 .15 కోట్లు మంజూరు.
- 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మతులకు రూ.1.50 కోట్లు మంజూరు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో పేద ప్రజలకు వైద్య సౌకర్యాలు మెరుగుపరిచేందుకు పెద్ద ఎత్తున పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు. శనివారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. నిరుపేదల వైద్యంకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య ఇస్తుంది. ప్రస్తుత సమాజంలో వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయినవి. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో వైద్యశాల నిర్మించి పేదలకు వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చినప్పటికీ గత పాలకుల అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు వైద్యం అందుబాటులో లేకుండా పోయింది. వైద్యశాల నిర్వహించడానికి వైద్య సేవలు అందించడానికి సరైన మౌలిక వసతులు లేకుండా పోవడంతో పేదలకు ఉచిత


**మిగతా 3వ పేజీలో**


## మన్నవ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



**15 వేలమందికి అన్నదానం**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో మన్నవ మోహనకృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా శనివారం భారీ స్థాయిలో 15 వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, నసీర్ అహ్మద్, ఏపీఐడిసి ఛైర్మన్ దేగల ప్రభాకర్ గారు, డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రణం హరిబాబు, టీడీపీ నాయకులు మన్నెం నాగమలేశ్వరావు పాల్గొన్నారు. అనంతరం మన్నవ మోహనకృష్ణ భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు. కార్యక్రమానికి అంచనాకి మించి భక్తులు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నదానం కార్యక్రమం ఇ నిర్వహించామని మన్నవ మోహన కృష్ణ చెప్పారు. గణపతి ఆశీస్సులతో కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రతి ఇంటిలో ఆనందం నిండాలని మన్నవ మోహనకృష్ణ వినాయకుని కోరారు. మన్నవ యూత్ కమిటీ సభ్యులు సాయిమాధవ్, సాయినాథ్, సంతోష్, చందు, అనంత్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## సమాజంలో అత్యున్నత వృత్తి ఉపాధ్యాయులదే

### విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య




**గుంటూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థులతో ఉపాధ్యాయులకు మమతానుబంధం ఉండాలని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో శనివారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఏ రంగంలోనూ లేని, ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్న అతి గొప్ప అవకాశం సాధ్యమైనంత


**మిగతా 3వ పేజీలో**

# శివశక్తి ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ



**వినుకొండ, మేజర్ న్యూస్ :**
వినుకొండ మండలం విఠంరాజు పల్లి గ్రామంలోని బదిరుల పాఠశాల విద్యార్థులకు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు శనివారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల లోని 80 మంది పిల్లలకు ఫౌండేషన్ మేనేజర్ రమేష్,చేతుల మీదగా నోట్ బుక్స్ అందజేశారు. విభిన్నప్రతిభావంతుల విద్యార్థులకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, శివశక్తి ఫౌండేషన్ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. పిల్లలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించి వినుకొండ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు.

# సూర్య ఘర్ పై సమీక్ష సమావేశం

**నరసరావు పేట మేజర్ న్యూస్ :**
శనివారం నరసరావు పేటలోని జిల్లా కలెక్టరేట్లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పథకం "సూర్య ఘర్ " పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. నరసరావు పేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు , జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు సమక్షం లో, విద్యుత్ శాఖ అధికారులు, వెండర్స్ తో సోలార్ ప్యానల్స్ అమరిక గురించి అమలు లోని లోటుపాట్లపై చర్చించడం జరిగింది. అధికారులు, వెండర్స్, బ్యాంకర్ల సమన్వ యంతో ప్రజలకు సోలార్ వినియోగంపై అవగాహనా కల్పించి పథకాన్ని మరింత సమర్ధ వంతంగా అమలు చేయాలని ఏవైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచిం చడం జరిగింది.








# నూతన ఎంపీడీవోనీ మర్యాదపూర్వకంగా కలిసిన సొసైటీ చైర్మన్

**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :**
శనివారం రోజు నూతన MPDOగా బాధ్యతలు చేపట్టిన MPDO మాధురి నీ..బొల్లా పల్లి సొసైటీ చైర్మన్ "పెసల వెంకట నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు నిమ్మకాయలబాబురావు మండల మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ మండల నాయకులు అద్దలపూడి శీను తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేసిన.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

– రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కొమెర అంకారావు
– కెఎల్ యులో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు





**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కొమెర అంకారావు అన్నారు. ఒన్ ఎర్త్ ఒన్ లైఫ్ , కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ సంయుక్త అధ్వర్యంలో శనివారం వడ్డేశ్వరం కెఎల్ యు గ్రీన్ ఫీల్డ్ ప్రాంగణంలో పర్యావరణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కొమెర అంకారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని, ప్రతి చిన్న మార్పు పెద్ద ఫలితాలకు దారితీస్తుందన్నారు. ఇంట్లో నుంచే ప్రకృతి సంరక్షణ ప్రారంభించాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై ప్రతీ ఒక్కరు భాధ్యత తీసుకోవాలన్నారు. మనుషులకు సోకే అనేక రకాల వ్యాధులకు ఇంటి పెరడులో పెంచే మొక్కల ద్వారా నివారించుకోవచ్చునని తెలిపారు. నదులలో ప్యాక్టరీల వ్యర్థాలను పడేయడం వల్ల మానవ మనుగడ ప్రమాదకరంగా మారుతుందన్నారు. గుంటూరు జిల్లా అటవీశాఖ అధికారిణి ఎం.హిమ శైలజ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మన చుట్టూ ఉన్నపర్యావరణం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. వనరులను కలుషితం చేయకుండా ప్రతి ఒక్కరూ స్పృహ కలిగి ఉండాలన్నారు. తాడేపల్లి మండల తహసీల్దారు డి.సీతారామయ్య మాట్లాడుతూ ప్రస్థుతం అభివృద్ది పేరుతో జరుగుతున్న భారీ నిర్మాణాలు, వాతావరణ కలుషితం వల్ల నదులు, సముద్రాల్లోని జీవ రాసులు పెద్దఎత్తున చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల జీవరాసుల పరిమితి తగ్గుదల మానవాళికి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని అన్నారు. రాబోయే భవిష్యత్తు తరాల కోసం స్వచ్ఛమైన గాలిని, నీటిని అందించగలిగితే అదే అసలైన అభివృద్దిగా పరిగణించాలని సూచించారు. కెఎల్ యు డీన్ డాక్టర్ కెఆర్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, మొక్కలు నాటి సంరక్షించడం, నీటి వనరులను పొదుపుగా వినియోగించడం వంటి అంశాలపై విద్యార్దులకు అవగాహన కల్పించారు.
ఒన్ ఎర్త్ ఒన్ లైఫ్ వ్యవస్థాపకురాలు లీలాకుమారి ఏలూరి మాట్లాడుతూ ప్రస్తుతం ఆకుకూరలు, కూరగాయలు పురుగు మందులు లేకుండా ఉత్పత్తి చేసేందుకు మిద్దె తోటలను తాము విజయవాడ వేదికగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులను తీసుకోవడం వల్ల మానవ ఆయుష్షు పెరుగుతుందన్నారు. పురుగు మందులు వాడిన కూరగాయలు ఆరోగ్యానికి మంచిది కాదన్నారు. ఈ సందర్భంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ కార్యదర్శి కోనేరు శివకాంచనలత, వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్ది విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, సాక్ డైరెక్టర్ పి.సాయి విజయ్, ఒన్ ఎర్త్ ఒన్ లైఫ్ పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో నూతన బోరింగ్ పంపులు ప్రారంభోత్సవం



**నరసరావు పేట మేజర్ న్యూస్ :** నరసరావు పేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం నరసరావు పేటలో నూతనంగా నిర్మించిన బోరింగ్ పంపులను ప్రారంభించారు. స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం వద్ద ఒకటి, చంద్రబాబు నాయుడు కాలనీ వద్ద రెండు, ఎస్ ఆర్ కే టి కాలనీ వద్ద రెండు బోరింగ్ పంపులను ప్రారంభించారు. గత నెల రోజుల క్రితం చిలకలూరిపేట ఆశిష్ట స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో ఈ బోరింగ్ పంపుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆశిష్ట స్వచ్ఛంద సంస్థ సమర్థవంతంగా పని చేసి, నిర్ణీత సమయంలో నిర్మాణ పనులను పూర్తి చేసింది. ఈ పంపులు స్థానిక పేద ప్రజల మంచినీటి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ పేద ప్రజల కనీస అవసరాలను తీర్చడంలో ఎన్నారైలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి-4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్‌షిప్) విధానంలో భాగంగా స్థానిక సంస్థలు, వ్యక్తులు సహకారం అందించాలని కోరారు.ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంతో పాటు, ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా అభివృద్ధి పనులను చేపడుతున్నారు. అదే సమయంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో పలు ప్రజోపయోగ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు.
ఈ బోరింగ్ పంపుల నిర్మాణం వంటి కార్యక్రమాలు స్థానికులకు మంచినీటి సమస్యను పరిష్కరించడంలో దోహదపడనున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆశిష్ట స్వచ్ఛంద సంస్థ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

# తొగటి వీర క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలి

– తొగటి వీర క్షత్రియ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి




**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
తొగటి వీర క్షత్రియ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి కృష్ణమూర్తి అన్నారు. ఈ మేరకు తొగటి వీర క్షత్రియ సంఘం రాష్ట్ర నాయకులు శనివారం నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తొగటి వీర క్షత్రియ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ, తొగటి వీర క్షత్రియ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. చేనేత కులంలో తమ సామాజిక వర్గం వారు కీలకంగా ఉన్నారని గుర్తు చేశారు. తొగటి వీరక్షత్రియ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు అనంత మల్లికార్జున మాట్లాడుతూ తొగటి వీర క్షత్రియ కార్పొరేషన్ కోసం ఐక్యంగా కృషి చేస్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించలేదని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో తమ సమస్యలను పరిష్కరించే చర్యల్లో భాగంగా తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు నిధులు కేటాయించాలని, తమ సామాజిక వర్గ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. రాయలసీమ ప్రాంతంలోని పలు నియోజకవర్గాల్లో అధిక సంఖ్యలో ఓట్ల శాతం కలిగి ఉండి పార్టీల గెలుపు, ఓటములను ప్రభావితం చేసే సంఖ్యా బలం కలిగి ఉన్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటి విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ లు చొరవ చూపి తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొగటి వీర క్షత్రియ సంఘం రాష్ట్ర కోశాధికారి నరమాల శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లా కోటేశ్వరరావు, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పూజల అర్జున్ , చిత్తూరు జిల్లా అధ్యక్షులు పురం మల్లయ్య,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు భోజనపు వెంకట నారాయణ, తిరుపతి జిల్లా అధ్యక్షులు మందపల్లి బాబు, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు బొమ్మల వెంకట రత్నం రాష్ట్ర యువజన అధ్యక్షులు అరుణ్ కడప జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ, పల్నాడు జిల్లా అధ్యక్షులు చూపురి బాలయ్య, బాపట్ల జిల్లా అధ్యక్షులు గంజి పురుషోత్తం, ప్రకాశం జిల్లా అధ్యక్షులు పల్లా మల్లికార్జున, ఏలూరు జిల్లా అధ్యక్షులు చాటరీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్నది కౌలు రైతులే అని భూయజమానులకు కాకుండా కౌలు రైతులకే బ్యాంకర్లు పంట రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా క్రెడిట్ యాక్షన్ పై ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్యాంకులు వారీగా, పథకాలు వారీగా మైక్రో లెవల్ లో సమీక్షించటం జరుగుందని, బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలన్నారు. సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విలేకర్లతో మాట్లాడుతూ బ్యాంకర్ల డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో కౌలు రైతులకు పంట రుణాలు , ఎంఎస్ఎంఈ లకు , విద్యారుణాలు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు సూర్యఘర్, విశ్వకర్మ తదితర స్కీమ్స్ లకు బ్యాంకర్ల రుణాల మంజూరు పై సమీక్షించటం జరిగిందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరులో బ్యాంకులు కొంత వెనుకబడి ఉన్నాయని వాటికి సంబంధించిన కారణాలపై వివరాలు తెలుసుకోవటం జరిగిందన్నారు. బ్యాంకర్లకు అందుతున్న అప్లికేషన్లు డేటా సంబంధిత వివరాలు ఎలాంటి కారణాల వలన ఆగుతున్నాయో అనే అంశాలపైనా చర్చించామన్నారు. మొదటి త్రైమాసికంలో వ్యవసాయ పంట రుణాలు 22.67 శాతం, విద్యారుణాలు 8.2 శాతమే మంజూరు చేశారన్నారు. భూ యజమానులు రుణాలు తీసుకోవటం వలన కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వలేక పోతున్నామని బ్యాంకర్లు చెబుతున్నారని, కానీ జిల్లాలో దాదాపు 21,000 మంది కౌలు రైతులకు సంబంధించి భూ యజమానులు ఎటువంటి రుణాలు తీసుకోలేదని వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పంట రుణాలు మంజూరు చేయాలని ఆదేశించటం జరిగిందన్నారు. దేశంలో 70శాతంకు పైగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారని, పబ్లిక్, ప్రైవేటు బ్యాంకులు పూర్తిగా వ్యాపారధోరణితో కాకుండా సామాజిక బాధ్యతగా వ్యవసాయ అధారిత రంగాల అభివృద్ధికి, కౌలు రైతులకు పంట రుణాలు మంజూరు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కొన్ని బ్యాంకులు అయితే రుణాల మంజూరులో చాలా వెనుకబడి ఉన్నాయని, వీటికి సంబంధించిన సమస్యల అన్నింటిని బ్యాంకులో త్వరితగతిన పరిష్కరించుకోవాలని, లేకపోతే పబ్లిక్ సెక్టార్లలో ఆయా వివరాలు చూపించి ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాల్సి ఉంటుంది. ప్రజల ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా బ్యాంకర్ల పాలసీలు పనిచేయాలని, అలాంటి బ్యాంకర్లకే ప్రజాధరణ ఉంటుందన్నారు. కేంద్రంలో గౌరవ ప్రధాన మంత్రి, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల ఆర్థికాభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలకు బ్యాంకర్లు అందించే రుణ మంజూరుపై పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ డిసిసి, డి ఎల్ ఆర్ సి సమావేశంలో కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, శాసనసభ్యులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికంలో జిల్లాలో ప్రభుత్వ పథకాలకు బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాల మంజూరు పై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా సిసిఆర్సి కార్డులు జారీచేసిన వారికి పంట రుణాలు బ్యాంకర్లు ఖచ్చితంగా మంజూరు చేయాలని సూచించా మన్నారు. పంట రుణాలకు సంబంధించి వ్యవసాయ శాఖ సహయకులు గ్రామంలోని బ్యాంకులకు ప్రతి రోజు పది మంది కౌలు రైతులను పంపి వారికి రుణాలు మంజూరు చేసేలా జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించటం జరిగిందన్నారు. మెదటి త్రైమాసికంకు సంబంధించిన లక్ష్యాలను రానున్న నెల రోజుల్లో పూర్తి చేసి రెండవ త్రైమాసిక లక్ష్యాలను పూర్తి చేసేలా బ్యాంకర్లు ప్రణాళికలు అమలు చేయాలని సూచించామన్నారు. రుణాలు మంజూరు లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించామన్నారు. ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా వ్యాపారాభివృద్ధికి అందించే రుణాలపై ప్రజలకు అవగాహన కల్పించటంతో వాటిని సక్రమంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కౌలు రైతులకు ఇబ్బందులు లేకుండా రుణాలు మంజూరులో బ్యాంకర్లు సహకరించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో పథకాలు, బ్యాంకర్లు వారీగా సమీక్ష చేస్తే లక్ష్యాలు అధిగమించక పోవటంలో ఉన్న సమస్యలు స్పష్టంగా తెలుసుకొని పరిష్కారదిశగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. కౌలు రైతులకు, పశుపోషణకు బ్యాంకర్లు మరింత మెరుగ్గా రుణాలు మంజూరు చేయాలన్నారు. నిరుద్యోగుల స్వయం ఉపాధి కోసం ముద్రా, విశ్వకర్మ, ఎంఎస్ఎంఈ పథకాలకు వేగవంతంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చాలా మెరుగ్గా ఉందని, లక్ష్యానికి మించి అదనంగా రుణాలు మంజూరు చేస్తున్నారన్నారు. పేదరికం నిర్మూలన కోసం బ్యాంకు లింకేజీ రుణాలతో ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాల సక్రమంగా అమలు జరిగేలా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పథకాలకు క్రెడిట్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ.50 వేల నుంచి లక్ష వరకు డీబీటీ ద్వారా అందుతుందన్నారు. దీనికి సహాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంక్ లింకేజీ ద్వారా అమలు చేస్తున్న పథకాలకు రుణాలు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047 లో భాగంగా ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త కు నాంది పలికేలా బ్యాంకర్లు స్వయం ఉపాధి పథకాలకు రుణాలు మంజూరు చేయాలన్నారు. శాసనసభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరులో బ్యాంకర్లకు, ప్రజలకు మధ్య ఉన్నటువంటి చిన్న చిన్న గ్యాప్స్ ను పరిష్కరించేందిశగా కేంద్ర మంత్రి బ్యాంకర్లతో జరిగిన సమావేశంలో సమీక్షించి పరిష్కారదిశగా సూచనలు అందించారన్నారు. స్వయం ఉపాధికి, ఆర్థికాభివృద్ధికి వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా బ్యాంకు లింకేజీ ద్వారా ఆర్థిక సహాయం అందించే ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. శాసనసభ్యులు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రదాన మంత్రి మేక్ ఇన్ ఇండియా , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త సిద్ధాంతంకు అనుగుణంగా అమలు చేస్తున్న పథకాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. యూనియన్ బ్యాంక్ డీజీఎం జవహర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, శాసనసభ్యులు ఆధ్వర్యంలో జరిగిన డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో కౌలు రైతు రుణాలు, విద్యా రుణాలు, హౌసింగ్, ప్రభుత్వ పథకాల ద్వారా ఎంఎస్ఎంఈ వంటి రంగాలకు రుణాల మంజూరుకు బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించటానికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి దిశా నిర్దేశించటం జరిగిందన్నారు. కౌలు రైతులకు పంట రుణాలు నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకర్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం విద్యారుణాలు రూ.25 లక్షలకు, హౌసింగ్ రుణాలు 35 లక్షలకు పెంచటం జరిగిందన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి బ్యాంకర్లు కృషి చేస్తున్నాయన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, లీడ్ బ్యాంక్ మేనేజరు మహిపాల్ రెడ్డి, ఇండియన్ బ్యాంకు డీజీఎం గౌరిశంకర్, ఆర్బీఐ ఎల్డీఓ గిరిధర్, నాబార్డు డీడీఎం శరత్ బాబు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీందర్ బాబు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు జయలక్ష్మి, జిల్లా అధికారులు, పబ్లిక్, ప్రైవేటు బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వై.ఎస్.జగన్ హయాంలోనే ముస్లింలకు మేలు : ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నిస్వార్థంగా ముస్లిం మైనారిటీలకు మేలు చేసిన ముఖ్య మంత్రులు ఇద్దరే ఇద్దరున్నారని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. వారిలో ఒకరు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి కాగా... మరొకరు ఆయన తనయుడైన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని తేల్చి చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా నియమితులైన షేక్ ఖాసిం శనివారం ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి శాలువాతో అతన్ని సత్కరించి, పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ కుటుంబం వలనే ముస్లిం మైనారిటీల జీవితాలలో వెలుగులు విరబూసాయని తెలిపారు. నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 4 శాతం రిజర్వేషన్లతో ముస్లిం సంక్షేమానికి ముందడుగు వేయగా... ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తన హయాంలో నాలుగడుగులు ముందుకు వేసి వారికి అన్ని రంగాల్లో సమాన వాటా కల్పిస్తూ పూర్తి స్థాయిలో ముస్లిం సమాజానికి మేలు చేకూర్చినట్లు చెప్పారు. దశాబ్దాల కాలం నుంచి పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా వెనుకబాటుతనానికి గురై అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయిన వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రిగా జగన్ అనేక ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసినట్లు వెల్లడించారు. ముస్లింల పేదరికానికి ప్రధాన కారణం నిరక్షరాస్యత అన్న వాస్తవాన్ని ప్రజా సంకల్ప పాదయాత్ర ద్వారా ముందే గ్రహించిన జగన్, తాను ముఖ్యమంత్రి అయిన వెంటనే ప్రణాళికాబద్ధంగా వారిలో అక్షరాశ్యతా శాతం పెంపుకు కృషి చేసినట్లు లేళ్ళ అప్పిరెడ్డి వివరించారు. ముస్లిం మైనారిటీలు ద్వితీయ శ్రేణి పౌరులు కాదు.. అందరితో సమానమే అని నిరూపించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి జగన్ అని తెలిపారు. ముస్లిం మైనారిటీల మనోభావాలు గుర్తించి గౌరవించడంలో జగన్ ఎప్పుడూ ఒకడుగు ముందే ఉంటారని ఆయన పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ముస్లింల సంక్షేమం జగన్ పరిపాలనలోనే సాధ్యమనే సత్యాన్ని ముస్లిం లోకానికి చాటి చెప్పాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మైనారిటీ విభాగానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మార్కెట్ బాబు, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), 39వ వార్డు వైసీపీ అధ్యక్షుడు షఫి, పార్టీ నేతలు పిల్లుట్ల మోహనరావు, అద్దంకి రాజా, మున్నా, బాజి, సుభాని, సాదిక్, సత్తార్, బాషా, ఇస్మాయిల్ బాబు, బీసీ నేత ఓర్చు శ్రీనివాసరావు, షేక్ రబ్బానీ, మంత్రి మహానంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఘర్ పథకంపై ఎంపీ లావు సమీక్ష





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని జిల్లా కలెక్టరేట్ లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పథకం "సూర్య ఘర్ "తెదేపా పార్లమెంటరీ పార్టీ నాయకుడు . నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు, జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు సమక్షంలో, శనివారం సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ అధికారులు, వెండర్స్‌తో సోలార్ ప్యానల్స్ అమరిక గురించి, అమలులోని లోటుపాట్లపై చర్చించారు. అధికారులు, వెండర్స్, బ్యాంకర్ల సమన్వయంతో ప్రజలకు సోలార్ వినియోగంపై అవగాహనా కల్పించి పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీ సూచించారు.

# పేదల వైద్యశాలాల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

వైద్యం అందుబాటులో లేని పరిస్థితులు గత పాలకుల వల్ల ఏర్పడ్డాయి. ఎన్నికల సందర్భంగా ప్రజలకు గ్రామాలలో వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చాం ఈ హామీలను అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పథకం కింద నియోజకవర్గంలో నూతనంగా నూతనంగా 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పెదకాకాని మండలంలో పెదకాకాని -1, చేబ్రోలు మండలంలో చేబ్రోలు-2, 3, మంచాల, నారాకోడూరు- 1, 2, శ్రీరంగాపురం, సుద్దపల్లి, వడ్లమూడి గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పొన్నూరు మండలంలో ఆరెమండ, బ్రాహ్మణ కోడూరు, నందూరు, పచ్చలతాడిపర్రు గ్రామాలలో 13 నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణానికి రూ. 7 .15 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. నియోజకవర్గంలో 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కింద చేపడతారు. కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతకు నిదర్శనమే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు అని ఆయన వెల్లడించారు.

# సమాజంలో అత్యున్నత వృత్తి ఉపాధ్యాయులదే

(మొదటి పేజీ తరువాయి)

మంది శిష్యులను పొందడమేనని వెల్లడించారు. సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా వారి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సమాజంలోనే అత్యున్నత వృత్తి ఉపాధ్యాయ వృత్తేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి వరకు ఆయన ఎదిగిన తీరు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారందరికీ ఆదర్శనీయమన్నారు. కొంత మంది విద్యార్థులు చదువులో వెనుకబడినా సరే ఎందరో ప్రపంచవిజేతలుగా నిలిచారని, మేధావులుగా విలసిల్లారని, ఎవరూ చిన్నారులపై చదువు విషయంలో ఒత్తిడి చేయరాదని సూచించారు. దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుడి చేతుల్లో ఉందని, భావి పౌరులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అతడిదేనని చెప్పారు. రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ వర్తమాన సమస్యలను అధిగమించటమే కాకుండా, భవిష్యత్ తరానికి పునాది వేసే భాగ్యం ఉపాధ్యాయులుగా మనకు మాత్రమే కలిగిందన్నారు. ఇది మనమంతా ఎంతో గర్వించాల్సిన విషయమన్నారు. ఉపాధ్యాయుడుగా ఎంత శాస్త్ర సాంకేతిక రంగాల ఆధారంగా బోధన చేస్తున్నామన్నది కాకుండా, ఎంత లోతుగా మన పరిజ్ఞానాన్ని రాబోయే తరంతో పంచుకుంటున్నామో ఆలోచించాలన్నారు. వృత్తి నైపుణ్యం పెంచటము మాత్రమే విద్య కాదు. కానీ, దాని ప్రధాన లక్షణం, వ్యక్తిని సృజనాత్మక విమర్శకుడిగా తయారుచేయటం. అంటే నేను, నాది, నా విజయం అనే భావనలు వదిలివేసి నా అనే అహం పోయినప్పుడు విశ్వజనీనమైన సృజనాత్మకత ప్రభవిస్తుందన్నారు. అదేవిధంగా విద్యావంతుడైన వ్యక్తి ఎక్కడైనా గౌరవింపబడతాడు. విద్యే నిజమైన మిత్రుడు, సౌందర్యం, యౌవనం, సంపదని తెలియజేసారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు క్రీడా కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన అధ్యాపక సిబ్బందికి బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ డీ.విజయరాము, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాస్టరింగ్ క్వాంటమ్ కంప్యూటింగ్ పుస్తకావిష్కరణ



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** పెదనందిపాడు కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్, కళాశాల ఎమ్.సి.ఎ శాఖాధిపతి, ప్రిన్సిపాల్ ప్రొఫిసర్ డా జి.వీర రాఘవయ్య విద్యార్థుల కొరకు వ్రాసిన మాస్టరింగ్ క్వాంటుం కంప్యూటింగ్ అనే పుస్తకాన్ని కళాశాలలో యాజమాన్య అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ ఆవిష్కరించారు. శనివారం స్థానిక కళాశాల లో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న యాజమాన్య అధ్యక్షులు, విశ్రాంత అదనపు ఎ.ఎస్.పి శ్రీ కాళహస్తి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల అందరు ఏ.ఐ సబ్జెట్ & క్వాంటుం కంప్యూటింగ్ గురించి తప్పక తెలుసుకోవాలి అని, ఐ.టి సెక్టార్ లో ఏ.ఐ స్పెషలైజేషన్ చేసిన వారికీ మంచి ఉద్యోగావకాశాలు అందుబాటులో వున్నవి అని తెలియ చేసినారు. విజ్ఞాన్ డిగ్రీ & పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి అనురాధ మాట్లాడుతూ రాబోవు రోజులలో విద్యార్థులకు క్వాంటమ్ కంప్యూటింగ్ కోర్సులో భాగమవుతుంది అని, క్వాంటమ్ కంప్యూటర్ క్లాసికల్ కంప్యూటర్ కంటే ఎన్నో రెట్లు ఫాస్ట్ గా పని చేస్తుంది తెలియచేసినారు. క్వాంటం కంప్యూటింగ్ అనేది క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడానికి క్వాంటమ్ మెకానిక్స్ సూత్రాలను ఉపయోగించే ఒక అధునాతన కంప్యూటింగ్ విధానం అని వివరించినారు. ప్రిన్సిపాల్ జి వీరరాఘవయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టాటా గ్రూప్ సహకారంతో ఇటీవల అమరావతి లో ప్రారంభించిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు ఐ.బి.ఎం వారు సమకూర్చనున్న క్వాంటమ్ కంప్యూటర్ ద్వారా మన అమరావతికి ప్రపంచములోని అన్ని ప్రాంతాలతో ఫాస్టేస్ట్ డిజిటల్ కనెక్టివిటీ ఏర్పడుతుంది అని మరియు మన రాష్ట్రాభివృద్ధికి ముఖ్య భూమిక పోషిస్తుంది అని వివరించినారు. ఈ కార్యక్రమములో కళాశాల అధ్యాపకులు కె ప్రతాప్ కుమార్, ఎ శ్రీనివాసరావు, ఆఫీస్ ఇంచార్జి డి లక్ష్మీనారాయణ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో శానిటేషన్ డ్రైవ్



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం పట్టణంలోని 24వ వార్డులో "శానిటేషన్ డ్రైవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బందితో పాటు ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. నరసరావుపేట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా వార్డులోని ప్రధాన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, మరియు సామాజిక ప్రాంతాలను శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణ పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ, "నరసరావుపేటను రాష్ట్రంలోనే అత్యంత శుభ్రమైన, ఆదర్శ మున్సిపాలిటీగా మార్చేందుకు మేము కృషి చేస్తున్నాము. ప్రజల సహకారంతోనే ఈ లక్ష్యం సాధ్యమవుతుంది. పరిశుభ్రత కేవలం మున్సిపాలిటీ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడు ఈ బాధ్యతలో భాగస్వామ్యం కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాలిటీ సిబ్బంది మరియు ఉమ్మడి కూటమి నాయకులు ఎమ్మెల్యే నాయకత్వంపై హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఇతర వార్డుల్లో కూడా ఇలాంటి శానిటేషన్ డ్రైవ్‌లను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా నరసరావుపేట పట్టణం పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ దిశగా మరో అడుగు ముందుకు వేసింది. ప్రజలు కూడా ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, పట్టణాన్ని ఆదర్శంగా నిలపడానికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో ఉత్తమ సేవలు అందించిన ఉత్తమ ఉపాధ్యాయులకు శుక్రవారం పలనాడు జిల్లా కేంద్రమైన నరసరావు పేటలో గురుపూజోత్సవ కార్యక్రమంలో మాచవరం మండలం మొర్జంపాడు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు చిలక రమేష్ గంగిరెడ్డిపాలెం దళితవాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్ రావు మాచవరం దళితవాడ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జయప్రదలను శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకే అందజేసి మెమొండతో ఘనంగా సత్కరించారు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ ఆధ్వర్యంలో ఈ అవార్డులను అందజేశారు. ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు పలు స్వచ్ఛంద కార్యక్రమాల్లో కూడా వీరు ముగ్గురు పాల్గొని ఎంతో పేరు గడించాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను ఎస్టియు మరియు యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు నేతలు అనంతరం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** పాఠశాలలో విద్యార్థులకు చక్కని విద్యను బోధిస్తూ వారికీ నైపుణ్యలను నేర్పిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులకు ఘన సన్మానం జరిగింది. శనివారం మధ్యాహ్నం పెదనందిపాడు మండల పరిధిలోని వరగాని ఎస్డబ్ల్యూ ప్రాథమిక పాఠశాలలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏం ఈ వో కెనడీ మాట్లాడుతూ గ్రామంలో పాఠశాలలో మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, విద్యార్థులకు సాయంత్రం ట్యూషన్ కూడా చెప్పిస్తున్నారని పాఠశాల అభ్యున్నతికి తోడ్పాటును అందిస్తున్న ఉపాధ్యాయులు ను సత్కరించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను చక్కగా వినియోగించుకొని బాగా చదివి జీవితం లో ఉన్నత స్థానాల్లో స్థిరపడి, ఉపధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ముందుగా విశ్రాంత ఉపాధ్యాయులు రత్తయ్య, సాయిబాబులను సత్కరించారు. తదనంతరం పాఠశాలలో పనిచేస్తున్న హెచ్ ఏం ఎల్ రామారావు, ఉపాధ్యాయులు కె అరుణ, ఆర్ ధనలక్ష్మి, డి సుధారాణి, వై శ్రీనివాసరెడ్డి లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బి మేరిమ్మ, ఎస్ ఏం సీ చైర్మన్ కె సంతోషం, గ్రామ పెద్దలు చెన్నుపాటి శివానాగేశ్వరరావు, కురేటి భూషయ్య, బందారు రాంబాబు, వర్ధనరావు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయ శాస్త్రంలో తెనాలి విద్యార్థి రికార్డు



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన భాగవతుల నాగసాయి శ్రీరామ్ న్యాయ శాస్త్రంలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి 9 బంగారు పతకాలను సాధించారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ఛాన్స్లర్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ చేతుల మీదుగా పతకాలను అందుకున్నారు. శుక్రవారం విశాఖపట్నంలో నిర్వహించిన యూనివర్సిటీ 11వ స్నాతకోత్సవం లో శ్రీరామ్ పలువురు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సమక్షంలో బంగారు పతకాలని అందుకున్నారు. శ్రీరామ్ ఎల్ ఎల్ ఎం లో క్రిమినల్ అండ్ సెక్యూరిటీ విభాగంలో గోల్డ్ మెడల్ తో పాటు ఎనిమిది సబ్జెక్టులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎనిమిది గోల్డ్ మెడల్స్‌ను సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్టు సభ్యులు శనివారం అభినందించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే లా యూనివర్సిటీ నుండి తొమ్మిది బంగారు పతకాలను అందుకున్న న్యాయశాస్త్ర విద్యార్థిగా శ్రీరామ్ పేరు పొందడం ముదాహమని అని ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. భవిష్యత్తులో శ్రీరామ్ మరింత ప్రావిణ్యతతో న్యాయ శాస్త్రంలో రాణించాలని ఆకాంక్షిస్తూ ,అతనిని ప్రోత్సహించిన తల్లిదండ్రులు భాగవతుల దుర్గాప్రసాద్, లలిత శారదలకు ట్రస్టు సభ్యులు ఆర్.వి.కిరణ్ కుమార్, మూర్తి వెంకటేశ్వరరావు, గుడివాడ బాలకృష్ణ, మదుపల్లి చంద్రశేఖర్, జంధ్యం రామారావులు శుభాకాంక్షలు తెలిపారు.

# అమూల్యమైన సేవలకు ఆపన్న హస్తం

**– నిరంతరం ప్రజా రక్షణకై పాటుపడే పోలీస్ సిబ్బందికి అండగా ఉంటాం**

**– జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు**



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**

క్రోసూరు పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ది.05.08.2025 వ తేదీన అనారోగ్య కారణాల వలన మరణించిన హెచ్ సి – 3441 యన్.హనుమంత చారి ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకొనుటకై హనుమంత చారి భార్య అయిన అనిత కి 1,00,000/–ల చెక్కును పోలీస్ అసోసియేషన్ నుండి చేయూత కింద చెక్కును ఎస్పీ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు పల్నాడు జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాల రావు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** మండల విద్యా వనరుల కేంద్రం చేబ్రోలు : శనివారం చేబ్రోలు ఎం ఆర్ సి దగ్గర గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు రఘు చలపతిరావు ఆర్ సుబ్బారావు ఆధ్వర్యంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు . ఎంఈఓ లు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రశంసలు అందుకుంటున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి అభినందనలు తెలియజేశారు. మండల పరిధిలో ఓర్పు సహనము ఈ విద్యా సంవత్సరం పాఠశాల ప్రతి సంవత్సరం ప్రైవేటు స్కూల్స్ నుండి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నమోదు శాతాన్ని పెంచడంలో , విద్యార్థుల ప్రగతి పురోగతి సాధించడంలో ముందుండి స్వచ్ఛంద సంస్థల ద్వారా విద్యార్థుల ఉపయోగాలు కంప్యూటర్ పొలిటిక్స్ స్పోకెన్ ఇంగ్లీష్ వెబ్ కెమెరా లాంటి వసతులు ఏర్పాటుచేసిన , విద్యార్థులు మరియు తల్లిదండ్రుల తో మంచి సమన్వయంతో పనిచేస్తూ ముందుకెళుతున్న ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించడం జరిగిందని అన్నారు . ముందుగా అభినందన సభలో ప్రస్తుతం చేబ్రోలు లో పనిచేస్తున్న ఈ సంవత్సరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత 9వ, 2వ, 1వ తరగతుల తెలుగు పాఠ్య పుస్తకాల రచయిత డా . అవ్వారి పద్మావతి యస్.జి.టి, మం.ప.మోడల్ స్కూల్, చీలిపాలెం మండలంలోని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు . అలానే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు శేకూరు జడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు టి విజయలక్ష్మి , కెసి హై స్కూల్ కొత్త రెడ్డిపాలెం నుండి సి హెచ్ చల్లా శివ శంకర రెడ్డి , పి శ్రీనివాసమూర్తి ఎస్జిటీ ఎంపీపీ ఎస్ (ప్రైమరీ) వేజెండ్ల , ఎం వి ఎస్ లక్ష్మి కుమారి ఎస్జిటి ఎంపీపీఎస్ (బి ఎఫ్ ఎస్) వేజెండ్లలు కార్యక్రమంలో మెమొంటోలు దృశ్యాలువాతో సత్కరించి ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో అభినందించారు . మండల స్థాయిలో పాఠశాల ఎన్రోల్మెంట్ పెంచడంలోనూ పాఠశాల నిర్వహణ మరియు విద్యార్థుల ప్రగతి సాధించుటలో ముందు వరుసలో ఉన్న సెకండియర్ టీచర్లు జి మాణిక్యరావు వీరనాయకులపాలెం , కె ఏసుబాబు (డిపెప్) సుద్దపల్లి , బి సంధ్యారాణి (హెచ్ ఈ )శల పాడు , జె రవీంద్రబాబు (ఎస్డబ్ల్యూ) కొత్త రెడ్డిపాలెం , ఎస్.కె అర్షతున్న (ఉర్దూ) నడింపేట చేబ్రోలు , జెకీరున్నిసా ఉప్పరపాలెం , కె శంకర్ (ఎ బి) నారాకోడూరు , వి సీతారామమ్మ (ఎస్ డబ్ల్యూ) గొడవర్రు , ఎం లీల శ్రీనివాసమూర్తి (ఎ ఎ) గౌడ పాలెం , సి నర్సిరెడ్డి కె సి ఈ ఎస్ కొత్త రెడ్డిపాలెం మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా 10 మందికి శాలువలతో సత్కరించి పూలమాలలు వేసి మెమొంటోలు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ఏపీటీఎఫ్ ఎస్ టి యు యూనియన్ లీడర్స్ మాట్లాడుతూ సమస్యలు ఎన్ని ఉన్నా పని భారం పెరిగినా ఏ ఉపాధ్యాయుడు ఒత్తిడికి గురికాకుండా పిల్లలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పాఠశాలలను అభివృద్ధి పదంలో నడిపించాలని కోరారు . కార్యక్రమములు సీఆర్పీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## చల్లా శివశంకర రెడ్డికి
# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం

**గుంటూరు విద్య మేజర్ న్యూస్ :** కొత్త రెడ్డిపాలెం కే.సి హై స్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ గణితం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సి హెచ్ శివశంకర్ రెడ్డి గుంటూరు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. గుంటూరు రెవిన్యూ కళ్యాణ మండపంలో జిల్లాస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆయన గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారిని సి వి రేణుక చేతుల మీదుగా ఈ అవార్డును శివశంకర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా శివశంకర్ రెడ్డితో పాటు ఆయన సతీమణిని కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు న గౌరవముగా వేదిక పైకి ఆహ్వానించి ఇరువురికి శాలువాను కప్పి, పుష్ప గుచ్ఛాలను అందించి మోమౌంట్ ను బహుకరించారు. శివశంకర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించడానికి చేబ్రోలు కొత్తరెడ్డిపాలెం నుండి కొండవీటి కమిటీ విద్యాసంస్థల అధ్యక్షులు, కరస్పాండెంట్, కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు, శివశంకర్ రెడ్డి మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు తోటి ఉపాధ్యాయులు తదితరులు పెద్ద ఎత్తున కార్యక్రమ ప్రాంగణానికి విచ్చేసి కన్నుల పండుగ జరిగిన



అవార్డు ప్రధాన ఉత్సవాన్ని తిలకించి శివశంకర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. 8 సంవత్సరాల పాటు కేసి ఎలిమెంటరీ స్కూల్ నందు 29 సంవత్సరాల 6 నెల్లలు పాటు కేసి హైస్కూల్లో మొత్తంగా 38 సంవత్సరాలు ఉపాధ్యాయ బాధ్యతలతో ఇప్పటికీ విద్యార్థుల విద్యాభివృద్ధికి నిర్విరామముగా శివశంకర్ రెడ్డి కృషి చేస్తున్నారు. విద్యార్థులను రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొనటట్లు చేయడమే కాకుండా వారిని విజేతలుగా నిలపడంలో శివశంకర్ రెడ్డి విశేషమైన కృషి చేశారు. పదవ తరగతి విద్యార్థుల విద్యార్థుల అభివృద్ధి అంశాలలో గణితం సబ్జెక్టు నందు అత్యధికంగా విద్యార్థులు ఉత్తీర్ణతకు ఆయన చూపిన విధి నిర్వహణ శ్రద్ధ అత్యంత ప్రశంసనీయం ఈ సందర్భంగా హైస్కూల్లోని వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు శివశంకర్ రెడ్డి మాస్టారుకు అభినందనలు తెలిపారు.

# రోటరీ క్లబ్ అధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భముగా నరసరావుపేట రోటరీ క్లబ్ తరుపున ఉపాధ్యాయులకు నేషనల్ బిల్డర్ అవార్డు సర్టిఫికేట్ తో సన్మాన కార్యక్రమము నిర్వహించాము అని మరియు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ప్రొఫెసర్ సి హెచ్. శ్రీనివాసరావు జెఎన్టియుకె ప్రిన్సిపల్ పాల్గొన్నారు అని నరసరావుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ షేక్ కరీం మొహిద్దిన్ తెలియజేశారు మాట్లాడుతూ, మన భారతీయ సంప్రదాయంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత పూజనీయంగా భావించే వ్యక్తి గురువు. 'ఆచార్యదేవోభవ' అంటూ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను కీర్తిస్తాం. నిజం చెప్పుకోవాలంటే మన తల్లిదండ్రుల కంటే గురువులకే మన గురించి ఎక్కువ తెలుసనడంలో ఎలాంటి సందేహం లేదు. మన తెలివితేటలు, ఆలోచనల గురించి గురువులకే పూర్తిగా తెలుస్తుంది. చదువు మీద శ్రద్ధ తగ్గినట్టనిపించినా మనసు పక్కదారి పట్టినట్టు గుర్తించినా దండిస్తారు. సరైన దారిలో నడిపిస్తారు. అందుకే గురువును మించిన దైవం లేదంటారు అని అన్నారు నరసరావుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ షేక్ కరీం మొహిద్దిన్ మాట్లాడుతూ, గౌరవనీయమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎంతో మంది జీవితాలను తీర్చిదిద్దుతున్న గురువులను గౌరవించేందుకే మనం ఏటా ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకుంటాం. ఉపాధ్యాయుడిగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది, భారత రాష్ట్రపతిగా అత్యున్నత స్థానానికి చేరుకున్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా మనం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం. విద్యాబుద్ధులు నేర్పించే గురువులను సత్కరించటం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు.

# అదుపులో తురకపాలెం

- **జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి వెల్లడి**
- **రక్త నమూనాల సేకర**
- **650 ఇళ్లలో సర్వే**
- **పరీక్షలు నిర్వహించిన ఎయిమ్స్ నిపుణుల బృందం**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు గ్రామీణ మండలం తురక పాలెం గ్రామంలో పరిస్థితులు పూర్తి స్థాయిలో అదుపులో వున్నాయని , ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిరంతరం వైద్య ఆరోగ్య ఇతర సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తురకపాలెం గ్రామంలో 650 ఇళ్లకు సర్వే నిర్వహించి సింటమెటిక్ కేసులకు సంబంధించి 56 మందికి బ్లడ్ కల్చర్ తీసి మెడికల్ కళాశాలకు పంపించడం జరిగింది. శనివారం మరియు ఆదివారం ప్రత్యేకంగా 50 టీములతో ప్రతి ఇంటికి వెళ్ళి ఆరోగ్యానికి సంబంధిం చి 41 పారామీటర్స్ అంశాలపై సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో మైక్ ల ద్వారా ఆరోగ్యసూత్రాల పై అవగాహన కలిగేలా విస్తృత ప్రచారం కల్పించడం జరుగుతుందన్నారు. మంగళగిరి ఎయిమ్స్ నుండి ఎక్స్ పర్ట్ టీం ఇన్వెస్టిగేషన్ నిర్వహించి ఆరోగ్యంపై ఆరా తీస్తున్నారని , రాష్ట్ర స్థాయి నోడల్ ఆఫీసర్స్ బృందం మొత్తం గ్రామలోనే వుండి వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి అన్ని కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించడం జరుగుతున్నదన్నారు. ఈ రోజు సాయంత్రం 6 గంటల వరకు 895 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలకు మైకుల ద్వారా తెలియజేయడం జరుగుతున్నదన్నారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు మొత్తం 2,850 మందికి ఉపాహారం మరియు 3500 మందికి మధ్యాహ్న భోజనం అందివ్వడం జరిగింది. గ్రామంలోని ఎస్సీ కాలనీలో మూడు , బీసీ కాలనీలో రెండు , అల్లం బజార్లో ఒకటి , పాత పంచాయితీ కార్యాలయం సమీపంలోని కుమ్మర బజార్లో ఒకటి , ఎల్ వి ఆర్ కాలనీ లో ఒకటి , వినాయక షెడ్ సమీపంలోని సచివాలయంలో ఒకటి ఆహార పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు ఈ తొమ్మిది ప్రాంతాల్లో తొమ్మిది మంది రెవెన్యూ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. జిల్లా పంచాయితీ శాఖ ఆధ్వర్యంలో తురకపాలెం గ్రామ పంచాయితీలో తేది. 02-09-2025 నుండి 06-09-2025 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడుతున్నాయన్నారు. పంచాయతీలోని అడ్డ బజార్లోని 1.2 కి.మీ సీసీ సైడ్ డ్రైయిన్ , ఎస్సీ కాలనీలోని నాలుగు ముఖ్యమైన వీధుల్లో డ్రైన్ నందు పూడిక తీయించటం జరిగినది. ఎస్సీ కాలనీ మరియు గ్రామము లోని ఇతర వీధులలోని ప్రధాన రహదారిలో ఉన్న 91 కుప్పలను డ్రైన్ సిల్ట్ తొలగించడమైనది. గ్రామంలో 0.5 కి.మీ. దూరంలో ఉన్న ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని సైడ్ డ్రైన్ ల యందు అబేట్ పిచికారీ చేయడం జరిగింది. ఎస్సీ కాలనీలోని అన్ని ప్రాంతాలలో బ్లీచింగ్ మరియు సున్నము చల్లించటం జరిగినది. జేసీబీ సహాయంతో గ్రామంలోని శివాలయం వద్ద నుండి సెంటర్ వరకు రోడ్డుకి ఇరువైపుల చిల్లచెట్లు తొలగించి శుభ్రం చేయడం జరిగింది. మొత్తం 150 మంది సిబ్బంది , పది మంది పంచాయితీ కార్యదర్శులు మరియు శానిటేషన్ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణలో కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడం జరుగుతున్నదన్నారు. అలాగే ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ తురకపాలెం గ్రామంలో పూర్తిస్థాయిలో గుంటూరు నుండి వాటర్ ట్యాంకర్స్ ద్వారా రక్షిత మంచి నీటిని సరఫరా చేయడం జరుగుతున్నది. ప్రతి రోజు ఎస్సీ , బీసీ , ఓసీ కాలనీ ఏరియాలో త్రాగటనికి 20 లీటర్లు వాటర్ బబుల్స్ ద్వారా 610 బబుల్స్ ఇంటి ఇంటికి సరఫరా చేయడం జరిగింది. ఎస్సీ మరియు బీసీ ఏరియా లో 4000 లీటర్లు 9-ట్యాంకర్స్ , ఓసీ ఏరియాలో 12000 లీటర్లు -2 ట్యాంకర్ల ద్వారా నీటిని ఇతర అవసరాల నిమిత్తం సరఫరా చేయడం జరుగుతున్నది. గ్రామంలోని అన్ని ప్రాంతాలకు త్రాగుటకు మరియు ఇతర అవసరాలకు ఇంటింటికి నీటి సరఫరా చేయడం జరుగుతున్నదన్నారు. ప్రాంతీయ లేబరేటరీలలో నీటి నమూనాలను పరీక్షించగా అందులో ఎటువంటి హానికార రసాయనాలు , పదార్థాలు లేవని నివేదిక అందిందన్నారు.

తురకపాలెం గ్రామాన్ని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో పశువుల శాల వున్న ప్రతి ఇంటిని ప్రతి ఇంటిని ఇప్పటికే సందర్శించడం జరిగింది. పశువుల శాలలో వున్న పేడ, మూత్రం, పంచాయతీ శాఖ వారి సహాయంతో తొలగించి శుభ్రపరచడం జరిగింది. ప్రజలకు పరిశుభ్రత విషయంలో అవగాహన కలిపించడమైనది. అది సిటీఓ లేని కారణంగా ప్రస్తుతం పని చేయడం లేదన్నారు. గాని ప్రాంతంలో గాలి నాణ్యత పర్యవేక్షణ ప్రారంభించబడగా, ఫలితాలను ఈ నెల 8వ తేది నాటికి విజయవాడలోని ఈపిఐపిసిబి లాబొరేటరీ నివేదించనున్నదన్నారు. ప్రజలెవరూ అనవసరమైన ఆందోళనలకు గురి వద్దని గ్రామంలో సంభవించిన మరణాలకు గల కారణాలపై జాతీయ , రాష్ట్ర స్థాయిలోని వైద్య బృందలచే విశ్లేషించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తెలిపారు .

# విద్యార్థులకు పాఠాలు చెప్పిన ఎమ్మెల్యే



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో శ్రీ అల్లూరి సీతారామరాజు ఎంపీఎల్ మోడల్ హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించి, విద్యా ప్రమాణాలు మరియు మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సరదాగా పాఠాలు కూడా బోధించారు. ఎమ్మెల్యే తన సందర్శనలో భాగంగా, పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందా, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా అనే అంశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్ రికార్డులను పరిశీలించి, ఉపాధ్యాయుల హాజరు మరియు విద్యా ప్రక్రియను సమీక్షించారు. అదే విధంగా విద్యార్థులకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై కూడా ఆయన దృష్టి సారించారు. తరగతి గదిలోకి ప్రవేశించిన డాక్టర్ చదలవాడ అరవింద బాబు విద్యార్థులతో సరదాగా సంభాషిస్తూ, వారికి పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే యొక్క ఈ చొరవ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడంతో పాటు, ఉపాధ్యాయులకు కూడా ప్రోత్సాహాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు కూడా పాల్గొన్నారు. పాఠశాలలో విద్యా నాణ్యత మరియు సౌకర్యాలను మెరుగుపరచడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ ఆకస్మిక తనిఖీ విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సానుకూల వాతావరణాన్ని సృష్టించింది.


# అభినందనలు అందుకున్న కొల్లిపర నాగ శిరీష



**దుగ్గిరాల , మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుని కొలిపర నాగ శిరీషను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వి కృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించి. అభినందించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుని కొల్లిపర నాగ శిరీష స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రటరీగా ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా మందా రాజశేఖర్

**– రామాపురం గ్రామంలో పేద కుటుంబంలో జన్మించిన ఉపాధ్యాయుడు**



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని దాచేపల్లి మండలం లోని ఎంపీపీ ఎస్ బీసీ కాలనీలోని పాఠశాల యందు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న మందా రాజశేఖర్ కు పల్నాడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు వరించింది. శుక్రవారం నర్సరావుపేటలోని భువనగిరి టౌన్ హాల్‌లో పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, నరసరావు పేట శాసన సభ్యులు చదలవాడ అరవింద్ బాబు చేతుల మీదగా అవార్డును అందుకున్నారు . పూల దండలతో, దుశ్యాలువాతో, ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు . దాచేపల్లి మండలంలోని రామాపురం అనే ఒక చిన్న గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టి ఎంతో కష్టపడి చదువుకొని , ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించి, గ్రామానికి ఆదర్శంగా నిలిచాడు , పిల్లల భవిష్యత్తు ధ్యేయంగా, ఉపాధ్యాయ వృత్తి ప్రాణంగా భావిస్తూ, ఎంతో మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్ది, ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా మండలంలోని నాయకులు, అధికారులు , తోటి ఉపాధ్యాయులు ఎంతగానో ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు పల్నాడు జిల్లా అధ్యక్షులు శ్రీ ఎల్వి రామిరెడ్డి, పల్నాడు ఏరియా కార్యదర్శి కే రామలింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పరిశీలన యాత్రకు వెళ్లిన జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు






**దుగ్గిరాల , మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు గ్రామంలో గల జడ్పీ హెచ్ఎస్ పాటశాలలోని ప్రొఫెషనల్ కోర్స్ ఆటోమేటివ్ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి కృష్ణారావు చొరవతో శనివారం విట్ ఏపీ యూనివర్సిటీకి పరిశీలన యాత్రగా వెళ్లినట్లు తెలిపారు. ఆటోమేటివ్ ఒకేషనల్ కోర్సుల గురించి విద్యార్థులకు యూనివర్సిటీ బృందం వివరించారు. కోర్సుల ప్రాధాన్యం ,భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు, పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైలర్ జనార్దన్ రావు ట్రైనర్స్ ఝాన్సీ, కళ్యాణి, పాల్గొన్నారు. పరిశీలన యాత్రలో విద్యార్థులు పలు అంశాలపై అవగాహన పెంపొందించుకున్నట్లు తెలిపారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామపంచాయతీలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జరిగింది .గ్రామంలోని రెండు రేషన్ షాపుల పరిధిలో ఉన్న రేషన్ లబ్ధిదారులకు నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు కొండూరు బుజ్జి , ఎంపీపీ షేక్ జబీన్ ,టిడిపి అధ్యక్షురాలు. కే. శ్రీ అనిత ఏఎంసి చైర్మన్ ఝాన్సీ రాణి, కన్వీనర్ తాడిబోయిన రాంబాబు, కే. శివ నాగ మల్లేశ్వరరావు ,ఎక్స్. ఎం పి టి సి . పోసాని అప్పారావు ,సొసైటీ చైర్మన్ తొలిచూరి శంకర్, పంచాయతీ కార్యదర్శి ఆర్ . కిషోర్ . విఆర్ఓ రతన్ కిషోర్, షాప్ డీలర్లు రేషన్ షాప్ డీలర్లు ప్రసన్న కుమార్ ,అక్షయ్ పాల్గొన్నారు.

# ఎం ఏ ఎం మహిళ ఇంజనీరింగ్ కాలేజీలో టీచర్స్ డే వేడుకలు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక కేసన పల్లిలోని ఎం ఏ ఎం మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకల్లో పాల్గొన్నటువంటి ఎంఏఎం కళాశాల చైర్మన్ మెదరమెట్ల రామశేషగిరిరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు దేశ భవిష్యత్తు అంతా కూడా ఉపాధ్యాయులు చేతుల్లోనే ఉంటుంది అని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు అదేవిధంగా ఎం ఏ ఎం కళాశాల డైరెక్టర్ దరువురి శ్రావ్య పృథ్వీ రాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అనేది ఒక ఉద్యోగం కాదు అది ఒక సామాజిక ఉద్యమం అని ఉపాధ్యాయులు సేవలు గుర్తు చేశారు. స్టూడెంట్స్ అందరూ కూడా కలిసి ఈ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులకు ఉద్యోగులకు అందరికి కూడా గేమ్స్ నిర్వహించి ఆ గేమ్స్ లో ఎవరైతే యాక్టివ్ ఉన్నారో వాళ్ళందరూ కూడా ప్రైజెస్ ఇచ్చి అక్షింతలు ఉపాధ్యాయుల చేతులకు ఇచ్చి వాళ్ళు పాదాలకు నమస్కరించి ఉపాధ్యాయులు పట్ల వాళ్లకున్న అభిమానాన్ని చాటుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాధినేని రామారావు టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ అందరు కూడా పాల్గొనడం జరిగింది.

# తురకపాలెంలో భయం.. భయం..

**– గ్రామాన్ని సందర్శిస్తున్న అధికారులు నేతలు**
**– గ్రామస్తులకు తాగునీరు, ఆహారం**
**– ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు**





**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**

గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామస్తులు భయం గుప్పెట్లో చిక్కుకున్నారు. ఏ క్షణాన ఏ ఉపద్రవం ముంచుకొస్తుందని... ఎలాంటి వార్త వినాల్సి వస్తుందో అని తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో అనతి కాలంలో కాలంలోనే సుమారు 30 మంది మృత్యువాత పడ్డారు. వరుస మరణాల నేపథ్యంలో వివిధ పత్రికల్లో చానల్లో వరుస కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో స్థానిక అధికారులతో పాటు ప్రభుత్వం సైతం విషయాన్ని సీరియస్ గా తీసుకుంది. ఆరోగ్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులుతో పాటు రాష్ట్ర, జిల్లాస్థాయి ఆరోగ్య శాఖ అధికారులు గత కొన్ని రోజులుగా నిత్యం గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. రక్త నమూనాలు సేకరిస్తున్నారు. కాలువల్లో బ్లీచింగ్ ఫినాయిల్ చల్లుతున్నారు. మృతుల కుటుంబాల ను పరామర్శిస్తున్నారు. శనివారం ప్రత్యేక ఆహార శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తురకపాలెం గ్రామంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న అనుమానిత మరణాల విషయాన్ని ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లినారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామంలో మంచినీటి ట్యాంకర్ల ద్వారా ఉచితంగా త్రాగునీరు అందించటం, గ్రామ మంతటా పరిశుభ్రత చర్యలు తీసుకోవడం, ప్రత్యేక డాక్టర్ల బృందంతో బ్లడ్ శాంపిల్స్ తీసుకొని తగు కారణాలను కనుగొనుటకు వైద్య పరీక్షలు నిర్వహించటం, ఉచితంగా భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు వారందరితో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించి గ్రామస్తులందరిలో ధైర్యం పెంపొందిందే విధంగా చర్యలు తీసుకుంటూ వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా అధికారులను, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ ప్రతిరోజు తురకపాలెం గ్రామాన్ని సందర్శిస్తూ స్పష్టమైన ప్రణాళికతో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని సౌకర్యాల్ని కల్పిస్తూ అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తురకపాలెం గ్రామ ప్రజలందరూ ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి నిమిషం అధికారులు, ప్రజా ప్రతినిధులతో పర్యవేక్షణ చేస్తున్నానని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేశారు.

**అరుదైన వ్యాధిగా అనుమానం :**

గుంటూరు జిల్లా తురకపాలెం గ్రామంలో ఐదు నెలల వ్యవధిలో సుమారు 30 మంది చనిపోవడంతో ఊరంతా భయాందోళన నెలకొంది. జులై, ఆగస్టు నెలల్లో మరణాల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. ఈ అంతుచిక్కని మరణాల వెనుక 'మెలియోయిడోసిస్' అనే అరుదైన బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. సిబర్ఖోల్డెరియా సూడోమల్లై' అనే ఈ సూక్ష్మజీవి మట్టిలో, మురుగునీటిలో జీవిస్తుంది. ముఖ్యంగా వర్షాకాలంలో ఇది వేగంగా వ్యాపిస్తుంది. కలుషితమైన మట్టి, నీటితో సంబంధం ఉన్నప్పుడు ఈ వ్యాధి సోకుతుంది. చర్మంపై ఉన్న గాయాల ద్వారా, కలుషితమైన గాలి పీల్చడం వల్ల, లేదా నీరు తాగడం వల్ల బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తుంది. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలకు దీని ప్రమాదం ఎక్కువ. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా మధుమేహం, కిడ్నీ, లివర్ జబ్బులు ఉన్నవారు సులభంగా దీని బారిన పడతారు. తురకపాలెంలో మరణించిన వారిలో చాలామందికి ఇలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యాధి లక్షణాలు చాలా సాధారణంగా ఉంటాయి. జ్వరం, దగ్గు, న్యుమోనియా, చర్మంపై కురుపులు వంటివి కనిపిస్తాయి. ఇవి క్షయ (టీబీ) లాంటి ఇతర జబ్బులను పోలి ఉండటంతో వైద్యులు త్వరగా గుర్తించలేరు. అందుకే దీనిని"గొప్ప అనుకరణకారి" (the great mimicker) అని పిలుస్తారు. సరైన సమయంలో వ్యాధిని గుర్తించకపోవడం ప్రాణాల మీదికి తెస్తుంది. విషయం తెలిశాక ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించారు. వైద్య నిపుణుల బృందాలు గ్రామానికి చేరుకున్నాయి. ఇంటింటి సర్వే చేసి, సుమారు 2,000 మంది రక్త నమూనాలు సేకరించాయి. తురకపాలెం ఉదంతం ఒక పెద్ద ప్రజారోగ్య సమస్యను వెలుగులోకి తెచ్చింది. భారతదేశంలో మెలియోయిడోసిస్ కేసులు చాలా తక్కువగా నమోదవుతున్నాయి. కానీ, అంచనాల ప్రకారం ఏటా వేల మరణాలు ఈ వ్యాధి వల్లే సంభవిస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు .గ్రామీణ ప్రాంతాల్లో సరైన ల్యాబ్ సౌకర్యాలు లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఈ నిశ్శబ్ద మహమ్మారిని ఎదుర్కోవాలంటే నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలి. మట్టిలో, నీటిలో పనిచేసే రైతులు, మధుమేహులు జాగ్రత్తగా ఉండాలి. కాళ్లకు బూట్లు, చేతులకు గ్లోవ్స్ ధరించడం, గాయాలు కాగానే శుభ్రం చేసుకోవడం, కాచి చల్లార్చిన నీటిని తాగడం వంటివి తప్పనిసరి అని అధికారులు వివరించారు.

# గ్రామాల్లో తాగునీరు పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు

**– ప్రజా ప్రతినిధులు అధికారులు సమాజానికి రెండు కళ్ళు వంటి వారు**
**– సమీక్ష సమావేశంలో ప్రతిపాడు ఎమ్మెల్యే బి రామాంజనేయులు వ్యాఖ్య**






**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :**

తన నియోజకవర్గంలో తాగునీరు పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని ప్రతిపాడు శాసనసభ్యుడు బి. రామాంజనేయులు హెచ్చరించారు. గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జరిగిన నియోజకవర్గ సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. ఏ గ్రామంలో అయినా తాగునీరు ప్రజలకు సక్రమంగా అందాలని, అదే విధంగా పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమాజానికి రెండు కళ్ళు వంటి వారని అన్నారు. సమన్వయంతో పని చేస్తే సమస్యలు త్వరితగజన పరిష్కారం అవుతాయన్నారు ప్రజలకు అందాల్సిన సౌకర్యాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. దీనిపై అలసత్వం వహించవద్దని సూచించారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. సి ఈ ఓ జ్యోతి బసు మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే పెండింగ్ బిల్లులు రాకుంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఒక గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఏడు నెలల క్రితం తాను 70000 అభివృద్ధి పనులు చేశానని, వాటికి సంబంధించిన బిల్లుల విషయంలో అధికారులు తనను తిప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే రామాంజనేయులు అధికారులను నిలదీశారు. 70 వేల రూపాయల బిల్లులు కూడా ఏడు నెలల వరకు చెల్లించకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు .దీనిపై అధికారులు వివరణ ఇస్తూ నాలుగు రోజుల్లో విడుదల చేస్తామని చెప్పారు. లేకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఒక చిన్నపని చేసి దానికి సంబంధించిన బిల్లులు రాకపోవడంతో ప్రజాప్రతినిధి ఆవేదన వ్యక్తం చేయటం అధికారుల అలసత్వమే కారణం అన్నారు. ఇటువంటివి మరల పునరావృతం కాకుండా చూడాలని కోరారు. సమావేశంలో తెనాలి డి ఎల్ డి ఓ శ్రీదేవి, ప్రతిపాడు నియోజకవర్గ ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సర్పంచులు, డి ఎల్ డి వో లు, మెడికల్ ఆఫీసర్లు, ఈవోపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు పరిరక్షించాలి

**– జిల్లా ఎస్పి సతీష్ కుమార్**



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** అన్ని గ్రామాల్లో శాంతి భద్రతలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని, శాంతి భద్రతలు పరిరక్షించాలని జిల్లా ఎస్పి సతీష్ కుమార్ అన్నారు. శనివారం మధ్యాహ్న కాకుమాను పోలీస్ స్టేషన్ అయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్బంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని తెలిపారు. స్టేషన్‌లో పలు రికార్డులను తనిఖీ చేశారు. అయన వెంట ఎస్ ఐ ఏక్‌నాథ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆత్మకూరులో బాలగణపతి నిమజ్జనోత్సవం





**మంగళగిరి,మేజర్ న్యూస్ :** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు కౌండిన్య మహర్షి సెంటర్లో వినాయక చవితిని పురస్కరించుకొని శ్రీ కౌండిన్య మహాఋషి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలగణపతి నిమజ్జన మహోత్సవం శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వాకా రామ్ గోపాల్ గౌడ్, టీడీపీ ఆచంట నియోజకవర్గ పరిశీలకులు రుద్రరాజు వెంకటపతి రాజు హాజరై ఉత్సవాన్ని ప్రారంభించారు. మేళ తాళాలు, కనక తప్పట్లు, బాణాసంచా పేలుళ్లు, జై గణేష్ మహారాజ్ అంటూ గౌడ యువకుల జయ జయ నినాదాల మధ్య ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. గ్రామంలో ఆయా కూడలి ప్రాంతాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని కర్పూర నీరాజనాలు సమర్పించారు. అనంతరం స్వామివారిని గ్రామ శివారులోని కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ ప్రముఖులు తాతా కోటయ్య, వీరభద్రరావు, వెంకటస్వామి, సుబ్బారావు, సాంబశివరావు, పడమటి పుల్లారావు యూత్ ప్రతినిధులు యేమినేని కిషోర్, తాతాబాలకృష్ణ, తిరుపతయ్య, గోవర్ధనరావు, రవి సాయి, దేవరకొండ గోపి, నక్కా జయంత్, నందం మణికంఠ, కొండేటి రామకృష్ణ, శివ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలుత విగ్రహ దాతలు తాతామహేశ్వరరావు, శేషమ్మ దంపతులు, అతిథులను యూత్ ప్రతినిధులు శాలువాలతో సత్కరించారు.

# దుర్గి జూనియర్ కళాశాల అధ్యాపకురాలికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామర్స్ విభాగంలో పనిచేస్తున్న పగడాల లక్ష్మీ దేవి విజయవాడలోని A కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డును స్వీకరించారు. ఈ అవార్డు తోపాటు రాష్ట్ర ప్రభుత్వంచే ప్రశంసా పత్రం, శాలువా, జ్ఞాపిక మరియు రూ. 20,000 నగదు బహుమతిని అందజేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు ఆమె దుర్గి మండల ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది హర్షం వ్యక్తం పరిచారు. అధ్యాపకులు ఆమె కృషి, సేవా భావం విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. విద్యార్థినీ , విద్యార్థులు లక్ష్మీ దేవి ఘనంగా సన్మానించారు.

# వైఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పులిమెల మాణిక్యం



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలం, ముటుకూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక నాయకుడు పులిమెల మాణిక్యం, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. పార్టీ అధిష్టానం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. మాణిక్యం నియోజకవర్గంలో వైసీపీ కార్యకలాపాలలో చురుకుగా వ్యవహ రించడమే కాకుండా, మాచర్ల మాజీ ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికు సన్నిహితుడిగా ఉన్నారు. అందువల్ల ఈ పదవి ఆయనకు దక్కినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తన నియామకానికి సహకరించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్, దుర్గి మండల అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు (పెద్దబ్బాయి), ముటుకూరు మాజీ సర్పంచ్ తోటకూర నాగేశ్వరరావు, ఎంపిటిసి పసుపులేటి వెంకట్రామయ్య, దుర్గి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచర్ల యేసయ్య, సొసైటీ మాజీ చైర్మన్ అంజయ్య, దుర్గి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెలిదండి గోపాల్, మండల వైసీపీ యూత్ అధ్యక్షులు యకటిల బుచ్చిబాబు, అలాగే జాస్టి రమూర్తి, మారుతి, బాబురావు వంటి నాయకులకు మాణిక్యం ప్రత్యేక ధన్యవాదాలు

# ఘనంగా వినాయకుని నిమజ్జనం కార్యక్రమం




**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి గ్రామంలో ముదిరాజ్ యువత ఆధ్వర్యంలో వినాయకుని బొమ్మల నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు ఏనుముల కేసవరెడ్డి, నర్సా గురవారెడ్డి పాల్గొని , యువతతో కలసి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై గణపయ్యకు పూజలు చేసి, గంగమ్మ ఒడిలో వినాయకుడిని నిమజ్జనం చేశారు.

# అంగన్వాడీ సెంటర్‌కి టేబుల్స్ వితరణ






**ఈపూరు మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఈపూరు మండలంలోని ఉప్పరపాలెం గ్రామం నందు యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పమిడిపల్లి ఇశ్రాయేలు మనుమరాలు పుట్టినరోజు సందర్బంగా వారి సహకారంతో కొచ్చర్ల ఉప్పరపాలెం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ నందు విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్స్, చాకొలేట్లు,లంచ్ బాక్సులు పంపిణి చేసారు మరియు సెంటర్ కు అవసరం అయిన స్టడీ టేబుల్ అందచేశారని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ రాజ్ తెలియచేసారు. మరియు సహకరించిన దాతలకు ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ కూరాకుల శ్రీదేవి, ఫౌండేషన్ సెక్రటరీ రాహుల్ నాయక్,జనరల్ సెక్రటరీ మనోహర్ బాబు, సభ్యులు పెనుమల వెంకట్రావు, కడియం సునీల్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువులకు ఘన సన్మానం



**వినుకొండ, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువులను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బోధనేతర పనుల భారం కొంత ఉన్నప్పటికీ విద్యా విషయాలపట్ల అశ్రద్ధ వహించకుండా విద్యార్థులను తీర్చి దిద్దటంలో గురువులందరు శ్రమిస్తున్నారని అటువంటి గురువులను సత్కరించటం సముచితమని ఈ ఉపాధ్యా దినోత్సవ వేళ అటువంటి కార్యక్రమాన్ని ఆహ్లాద భరిత వాతావరణం లో నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ అఫ్ గ్రేటర్ వినుకొండ వారు అభినందనీయులని మండల విద్యాశాఖాధికారి సయ్యద్ జఫ్రుల్లా అన్నారు . స్థానిక జాషువ కళా ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం రోటరీ క్లబ్ అఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా నిర్వహించబడిన గురువుల సత్కార సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు . రోటరీ క్లబ్ అధ్యక్షులు యేరువ వెంకట నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో 13 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సభకు మరో ముఖ్య అతిధి గా హాజరైన మున్సిపల్ చైర్మన్ గారి సతీమణి కౌన్సిలర్ షేక్ షకీలా మాట్లాడుతూ మనిషి ఉన్నతంగా ఎదగడంలో గురువు పాత్ర ప్రముఖమని అటువంటి గురువులు ఎందరో తాను ఈ స్థితికి చేరుకోవడంలో మార్గదర్శకులు అయ్యారని అన్నారు . సభలో నియోజక వర్గంలోని వివిధ పాఠశాలలకు సంబంధించిన 13 ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు . సత్కారం అందుకున్నవారిలో శ్రీయుతులు T ప్రభాకరరావు (ప్రిన్సిపాల్ , గవర్నమెంట్ జూనియర్ కాలేజీ , వినుకొండ ), M రమాదేవి (SGT , వెల్లటూరు ), M శ్రీనివాసరావు (ఒకేషనల్ టీచర్ , శావల్యాపురం ), D V రామారావు (SA, వెల్లటూరు ), CH. చంద్ర శేఖర్ (SA, వినుకొండ ), P ఖాసింబీ (SGT, ఏనుగుపాలెం), R రాధా కృష్ణమూర్తి (PET, వినుకొండ ), విక్టోరియా రాణి (అంబేద్కర్ గురుకులం , ఉప్పలపాడు ), B హరియా నాయక్ (SA , నూజండ్ల ), A సుజాత (SGT , కొండ్రముట్ల ), G రవి (SA ఈపూరు), M రక్షణ (SGT , శివాపురం), B వీరాస్వామి (SA , ములకలూరు) ఉన్నారు. సభలో రోటరీ కార్యదర్శి షేక్ బాజీ , కోశాధికారి P నవీన్ , రోటరీ జిల్లా ప్రముఖులు ఆలా శ్రీనివాసరావు , చిరుమామిళ్ల కోటేశ్వరరావు , ముత్తినేని గిరిబాబు , మాజీ అధ్యక్ష , కార్యదర్సులు గుమ్మా శ్రీకాంత్ రెడ్డి, గుత్తా గురునాథం , రోటరీ ఫౌండేషన్ డైరెక్టర్ షేక్ మస్తాన్ , నాగేంద్రుడు మాష్టారు , ఉపాధ్యాయ నాయకులు బెజవాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు . రోటరీ జాయింట్ సెక్రటరీ సాదినేని శ్రీవాసరావు , మాజీ కోశాధికారి నాయబ్ రసూల్ , దావులూరి శ్రీనివాసరావు , గట్టుపల్లి యువప్రసాద్ తదితరులు సభలో పాల్గొన్నారు . సభాకార్యక్రమానికి వ్యాఖ్యాత గా క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కూచి రామాంజనేయులు వ్యవహరించారు . సభ అనంతరం ఉపాధ్యాయులకు , సభికులకు రోటరీ విందు సమకూర్చింది .

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో సర్వసిద్ధి

**– గణేశ్ విగ్రహాలను దర్శించుకున్న ఎంపీ పెమ్మసాని, ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఇంటా సర్వసిద్ధి కలగాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆకాంక్షించారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పట్నంబజారులో కన్యకాపరమేశ్వరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే నసీర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెమ్మసాని, నసీర్ మాట్లాడుతూ కన్యకాపరమేశ్వరి యూత్ ఆధ్వర్యంలో అన్నదానాలు, సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయ మన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. వినాయక ప్రతిమల ఏర్పాటు ద్వారా ఐక్యత పెరుగుతుందన్నారు. అనంతరం పరమాయి కుంటలో జనసేన సాగర్ యూత్ ఆధ్వర్యంలో గణేశ్ విగ్రహం వద్ద పెమ్మసాని, నసీర్ పూజలు నిర్వహించారు.

**99 అడుగుల విగ్రహానికి పూజలు :**

ఇన్నర్ రింగ్ రోడ్డులోని 99 అడుగుల గణేశ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే నసీర్ దర్శించుకున్నారు. అమరావతి కమిటీ ఆధ్వర్యంలో తొలుత ఎమ్మెల్యే నసీర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.




జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

**టి.బాలు**
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

**ఎన్.లక్ష్మీనారాయణ**
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

**విలేఖరులు కావలెను..**

| | |
|---|---|
| వినుకొండ | : శావల్యాపురం, నూజెండ్ల |
| నరసరావుపేట | : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్ |
| పెదకూరపాడు | : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి |
| సత్తెనపల్లి | : నకరికల్లు |
| తెనాలి | : తెనాలి రూరల్, కొల్లిపర |
| ప్రత్తిపాడు | : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు |
| మంగళగిరి | : తాడేపల్లి, మంగళగిరి |


# సీడాప్ ద్వారా 5ఏళ్లలో 50 వేలమందికి విదేశీ ఉద్యోగాలే లక్ష్యం


**– అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నాం**
**– ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు**
**– జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతకు మంత్రి లోకేష్ అభినందన**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీడాప్, ఓంక్యాప్ బలోపేతంపై దృష్టిసారించామని, సీడాప్ ద్వారా రాబోయే అయిదేళ్లలో ఇతర దేశాల్లో 50వేలమందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ & ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్), ఇండో యూరో సింక్రనైజేషన్ & జర్మన్ హెల్త్ కేర్ సంయుక్త భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్లేస్ మెంట్ పథకం (నర్సింగ్ ప్రొఫెషనల్స్) (ఓవర్ సీస్ ప్లేస్ మెంట్ స్కీమ్) కింద 14మంది నర్సింగ్, హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ కి జర్మనీలోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉద్యోగాలు కల్పిస్తూ కాల్ లెటర్స్ అందాయి. ఈ సందర్భంగా శనివారం ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జర్మనీలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... తొలిబ్యాచ్ లో సీడాప్ ద్వారా మొత్తం 171 మందికి శిక్షణ ఇవ్వగా, ఇప్పటికే వివిధ విభాగాల్లో 40మంది ఎంపికయ్యారని, 14 మంది త్వరలోనే జర్మనీ వెళ్తున్నారని అన్నారు. మిగిలిన అభ్యర్థులు కూడా వివిధ దశల్లో శిక్షణ పూర్తి చేస్తున్నారు, వారికి త్వరలోనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డీడీయూజీకేవై) – విదేశ్ అనుసంధానంతో గ్రామీణ యువతకు అంతర్జాతీయ ప్లేస్ మెంట్స్ లక్ష్యంగా సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

**అంతర్జాతీయ అవకాశాలే చంద్రబాబు లక్ష్యం :**

అంతర్జాతీయస్థాయి ఉద్యోగావకాశాలను ఆంధ్రప్రదేశ్ యువత అందిపుచ్చుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబుగారి లక్ష్యమని రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సీఎం చంద్రబాబు ముందుచూపుతో ఐటిని ప్రోత్సహించడంవల్ల ఈరోజు విదేశాల్లో పనిచేసే భారత ఐటి ప్రొఫెషనల్స్ లో 30శాతం తెలుగువారే ఉన్నారని, ఇప్పుడు ఎఐ & ఎంఎల్, క్వాంటమ్ టెక్నాలజీలపై దృష్టిసారించినట్లు తెలిపారు. ప్రస్తుతం జర్మనీ వెళ్తున్న ప్రతిఒక్కరూ మరో 10మందికి స్ఫూర్తిగా నిలవాలన్నారు. విదేశీ ఉద్యోగాల వల్ల మీ కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మారిపోతాయని, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను మన విద్యార్థులు అందిపుచ్చుకునే విధంగా సీడాప్–ఓంక్యాప్ ద్వారా విదేశీ భాషల్లో శిక్షణ ఇస్తున్నట్లు



తెలిపారు. హార్డ్ వర్క్ కు ప్రత్యామ్నాయం లేదని, పట్టుదల, కమిట్ మెంట్ తో యువత ముందుకు సాగాలన్నారు. బాబు సూపర్ – 6 లో ప్రధాన హామీ అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన అని, ఈ లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈనెలలోనే నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభించబోతున్నామని, ఇకపై చదువు పూర్తయిన తర్వాత కాకుండా చదువుకునేటప్పుడే జర్మనీ, జపాన్ వంటి విదేశీ భాష ల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. మన బిడ్డలకు ఇమిగ్రేషన్ ద్వారా మెరుగైన విదేశీ ఉద్యోగాలు



కల్పించాలన్న ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం. జర్మనీ, జపాన్ లో హెల్త్ కేర్, నర్సింగ్ ప్రొఫెషనల్స్ కు మంచి డిమాండ్ ఉందని అన్నారు.

**మహిళా సాధికారిత ద్వారా సమాజాభివృద్ధి :**

ఆర్థిక స్వాతంత్ర్యం ద్వారానే సమా జంలో మార్పు సాధ్యం. విదేశీ ఉద్యో గాల ద్వారా మీ కలలను సాకారం చేసు కొని కుటుంబాలకు గర్వకారణంగా నిలవండి. సమాజాభివృద్ధిలో మహిళా సాధికారిత కీలక పాత్ర పోషిస్తుంది. అందుకోసమే స్త్రీశక్తి వంటి పథకాలు, దీపం–2 వంటి పథకాల ద్వారా వారికి చేదోడుగా నిలుస్తున్నాం. మహిళలను గౌరవించేలా కెజి టు పిజి కరిక్యులమ్ లో మార్పులు తెస్తున్నాం. మహిళలను కించపర్చే సినిమాలను సైతం రిలీజ్ కాకుండా అడ్డుకోవాలన్నదే తమ అభి మతం. సీడాప్ ద్వారా ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రస్తుతం నర్సింగ్ విద్యను అభ్యసిస్తూ విదేశాలకు వెళ్లాలనుకునే యువతకు మీరు టార్చ్ బేరర్లుగా నిలవాలి. విదేశీ భాషలకు సంబంధించిన పరీక్ష కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ తెలిపారు. జర్మనీలో ఉద్యోగాలు సాధించిన నర్సింగ్ విద్యార్థులను లోకేష్ సన్మానించి, వారి వృత్తికి ఉపయోగపడేలా ట్యాబ్స్ అందజేసారు.

**రూ. 2. 8లక్షల ఉద్యోగం...కలగా ఉంది :**

బిఎస్సీ నర్సింగ్ కోర్సు చదివిన తాము స్థానిక ఆసుపత్రుల్లో నెలకు 15వేల నుంచి రూ. 20వేల జీతానికి పనిచేసే వాళ్లం. సీడాప్ ద్వారా శిక్షణ తర్వాత నెలకు రూ. 2. 8లక్షల శాలరీతో జర్మనీలో ఉద్యోగం లభించడం తమకు కలగా ఉందని జర్మనీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు. సీడాప్ ద్వారా శిక్షణ పొంది జర్మనీలో ఉద్యోగాలు సాధించిన 14మంది యువతీయువకులతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. వీరిలో 9మంది నిరుపేద ఎస్సీలు కాగా, ముగ్గురు బిసి లు ఉన్నారు. విదేశీ ఉద్యోగాలు పొందిన వారు మంత్రి లోకేష్ ఎదుట తమ మనోభావాలను తెలియజేస్తూ... తాము ప్రైవేటు కన్సల్టెన్సీల వద్ద ఇదే ఉద్యోగాల శిక్షణ కోసం సంప్రదిస్తే 8లక్షల వరకు అడిగారు. అంత డబ్బు భరించే స్థోమత మా కుటుంబాలకు లేదు. సీడాప్ ద్వారా ఒక్కరూపాయి తీసుకోకుండా 8నెలలపాటు ఎ1 నుంచి బి2 వరకు జర్మన్ భాషల్లో శిక్షణ ఇచ్చి, ఉద్యోగం వచ్చేలా చేశారు. వివిధ కారణాల వల్ల తొలిప్రయత్నంలో ఫెయిలైన వారికి సైతం మళ్లీ శిక్షణ ఇచ్చి పాసయ్యేలా చేశారు. జర్మనీ వెళ్లాక మా జీవితాలు మారిపోబోతున్నాయి. తమ కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ చేసిన సహాయాన్ని జీవితంలో మరువబోమని వారు పేర్కొన్నారు. దీనికి మంత్రి లోకేష్ స్పందిస్తూ... కూటమి ప్రభుత్వం ద్వారా శిక్షణ పొంది విదేశాల్లో ఉద్యోగాలు పొందిన ఒక్కొక్కరు పదిమంది జర్మనీలో ఉద్యోగాలు సాధించేలా గైడెన్స్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ గునిపాటి దీపక్ రెడ్డి, ఎపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి గణేష్ కుమార్, స్కిల్ ఇంటర్నేషనల్ యాక్టివిటీస్ సలహాదారు సీతాశర్మ, సీడాప్ సిఇఓ పి.నారాయణస్వామి, సీడాప్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కె.శ్యామ్ ప్రసాద్, సీడాప్ స్టేట్ మిషన్ మేనేజర్ ఎల్.ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# తురకపాలెం మృతుల కుటుంబాలకు 10 లక్షల ఆర్థిక సాయం అందించాలి

**– పౌర సంస్థల విజ్ఞప్తి**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** తురకపాలెంలో ప్రభుత్వ వైఫల్యాలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పరిశుభ్రమైన నీరు అందకపోవడం, పారిశుధ్యం పడక వేయడం, బెల్టు షాపులు కొనసాగడం లాంటి కారణాలతో గత 3 నెలలుగా 40 మందికి పైగా మరణించారని, వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని జనచైతన్య వేదిక, రేట్ పేయర్స్ అసోసియేషన్, అవగాహన, మానవత, నేస్తం, కోవిడ్ ఫైటర్స్, సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, మాదిగ ఎడ్యుకేషన్ ట్రస్ట్ తదితర పౌర సంస్థల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పౌర సంస్థల ప్రతినిధులతో కూడిన నిజ నిర్ధారణ కమిటీ ఈనెల 6వ తేదీ తురకపాలెం మృతుల కుటుంబాలను పరామర్శించి, మరణాలకు గల కారణాలు తెలుసుకొని, దళిత వాడలోని ప్రజలకు అవగాహన కల్పించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులుషిత నీటి సమస్యను పరిష్కరించి, స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలని తురకపాలెంలో పెద్ద ఎత్తున భూగర్భ జలాలను తరలిస్తూ జరిగే నీటి వ్యాపారాన్ని వెంటనే అరికట్టాలని, అనధికారికంగా నడుస్తున్న బెల్టు షాపులను శాశ్వతంగా తొలగించాలని, పారిశుద్ధ్య కార్మికులకు ఇస్తున్న 6 వేల రూపాయలు వేతనాన్ని 10 వేల రూపాయలకు పెంచి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని కోరారు. తురకపాలెం గ్రామంలో వీధులు, మురుగు కాలువలు శుభ్రం చేయడం, ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించడం లాంటి పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగకపోవడం వలన పారిశుద్ధ్య సమస్యలు ఉత్పన్నమై పలువురి మరణాలకు దారి తీసిందన్నారు. రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు



ఓరుగంటి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతినెల శుభ్రపరచకపోవడం వలన కూడా నీరు కలుషితమౌతుందని, గుంటూరు నగరంలో సగానికి పైగా ఓవర్ హెడ్ ట్యాంకులను తరచుగా శుభ్రం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్రాంత అడిషనల్ ఎస్.పి. కొణతం వెంకట చలపతిరావు ప్రసంగిస్తూ గత 3 నెలలుగా తురకపాలెంలో మరణాలు సంభవిస్తుంటే ప్రభుత్వ యంత్రాంగం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలను కలిసినప్పుడు పంచాయితీ అందిస్తున్న నీరు అప్పుడప్పుడు పురుగులు, పాచితో పచ్చగా వస్తుందని వివరించారన్నారు. నేస్తం సహ వ్యవస్థాపకులు, సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి ప్రసంగిస్తూ నేటి మరణాలకు బొడ్డు రాయితో ముడిపెట్టి మూఢనమ్మకాలను ప్రోత్సహించవద్దన్నారు. గత ప్రభుత్వం అందించిన నాసిరకపు మద్యమే నేటి మరణాలకు కారణమని కొందరు పేర్కొని చేతులు దులుపుకోవడం తగదన్నారు. మద్యం వ్యసనాన్ని దూరంగా ఉంచితే వారిలో రోగనిరోధక శక్తి పెరిగి త్వరిత గతిన జబ్బుల బారిన పడరన్నారు. మాదిగ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ ఏ.వి. పటేల్ ప్రసంగిస్తూ దళితవాడల్లో మద్యం వ్యసనాన్ని తగ్గించే కృషి జరగాలని, పారిశుద్ధ్యం పెంపుదలకు కృషి జరగాలని కోరారు. మృతుల కుటుంబాల పిల్లలకు విద్యను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలన్నారు. నేటి మరణాలతో 75 శాతం దళితవాడలోనే జరగడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో అవగాహన నేత రావి వెంకటరత్నం, కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకులు అల్లాబక్షు, సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ డాఎం టి. సేవ కుమార్ , మానవత కార్యదర్శి కె. సతీష్ తదితరులు ప్రసంగించారు.